18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 5 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

## ప్రజల సమస్యలపై అవగాహన పెంచుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04)ః భూ సమస్యలతో పాటు ఇతర సమస్యల పై అవగాహనా కలిపించుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ బాద్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 2లో

# 2 నెలలుగా జీతాల్లేవ్...

- జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న మునిసిపల్ కార్మికులు
- ఫండులేదని చెబుతున్న అధికారులు
- దీనస్థితిలో మున్సిపల్ కార్మికులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04)ః వికారాబాద్ మున్సిపల్‌లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో వారు వెలవెలలాడుతున్నారు. సమయానికి జీతాలు ఇవ్వకపోవడంతో నిత్యవసర సరుకులు, రోజు వారి ఖర్చులకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత డిసెంబర్, జనవరి రెండు నెలలు కార్మికులకు జీతాలు ఇవ్వని పరిస్థితిల్లో వికారాబాద్ మున్సిపల్ కొనసాగుతుంది. కార్మికులకు, మున్సిపల్ సిబ్బందికి సమయానికి జీతాలు అందకపోవడంతో ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో

ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు

# రూ. 2.25కోట్లు మంజూరు

- మాడ్గుల మండలంలోని 22 గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో 45 పనులకు 2కోట్ల 25లక్షలు సిఆర్ఆర్ నిధులు మంజూరు
- నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డికి కృతజ్ఞతలు: మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



నిధుల మంజూరు వివరాలు వెల్లడిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04):మాడ్గుల మండలంలోని 22 గ్రామాల ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలకు ప్రభుత్వం 2కోట్ల 25లక్షల రూపాయల నిధులు మంజూరుచేసిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయతిరాజ్ , గ్రామీణాభివృద్ధిశాఖల ద్వారా సిఆర్ఆర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈమేరకు మంగళవారం మాడ్గులలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలు నాయక్‌లతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ... మిగతా 2లో

# బీసీలు రాజకీయాల్లో రాణించేందుకు కృషి చేస్తా : కేఎల్ఆర్

- నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక
- ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కిచ్చన్న



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 04): జిహెచ్ఎంసిలో బడంగ్పేట్, మీర్పేట్ విలీనంపై చర్చలో బీసీలు రాజకీయాల్లో రాణించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లేనిన్ నగర్ బుడగ జంగం కమ్యూనిటీ హాల్లో నాయి బ్రాహ్మణ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ మరియు నూతన కమిటీ వర్గీకరణ మాజీ ఎమ్మెల్యే మహేశ్వర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదగా సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వచ్చే పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించి బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులకు తాను అండగా ఉంటారని హామీ ఇచ్చారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు తాను ఆలస్యంగా రావడం వల్ల మెజార్టీ తగ్గిన భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ సేనలు గెలిచేలా ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని కిచ్చన్నగారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన దాదాపు 200 మంది నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మీర్పేట్, బడంగ్పేట్ జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు ప్రతిపాదన చర్చ నడుస్తుందని కేఎల్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెప భాస్కర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయి, జంపాల ప్రశాంత్,హనుమంత్, చంద్రశేఖర్, మధు, శేషు, జగదీష్, బిఎంసి, ఎంఎంసీ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శంకర్ దాదాను... మరిపిస్తున్న ఆర్ఎంపీలు

- వచ్చీరాని వైద్యంతో గ్రామీణ జనానికి మందులు
- వైద్య ఆరోగ్య శాఖ మొద్దునిద్ర వీడేదెన్నడు !
- నిబంధనలు బేఖాతర్
- పాపం వైద్యులదే...

పొద్దుగాలటి సంది సంటోడు గుక్కపట్టి ఏడుస్తూనే ఉన్నడు. ఒళ్లంతా కాలిపోతుంది...చేతిలో చిల్లిగవ్వ లేదు. దవాఖానకు తీసుకెల్లాలంటే మండలానికి పోవాలి... ఊర్ల ఆర్ఎంపీ సాబ్ దగ్గరికెళ్తే పైస లేనిదే చేయి పట్టడు. ఊర్లోకి వెళ్లి ఎవరితానైనా అప్పు పుడుతుందో చూసిరా అయ్యా.. ఆర్ఎంపీ సాబ్ దగ్గరికెళ్లి మందు బిల్లులు తెచ్చి పందాం.. లేదంటే రాత్రికి మనం ఇబ్బంది పడాల్సి వస్తది.. ఇలా గ్రామీణ ప్రాంతాల్లో పైసల్లేని ఎంతో మంది కూలీనాలీ చేసుకునే పల్లె జనం ఆర్ఎంపీ వైద్యులమీదనే ఆధారపడాల్సి వస్తుంది. ఆర్ఎంపీలు కేవలం ఫస్ట్ ఏయిడ్ మాత్రమే చేయాల్సి ఉన్నా.. మన శంకర్ దాదా ఆర్ఎంపీలు మందు బిళ్లల దగ్గరి నుంచి సూదులు, గ్లూకోజ్లు, కట్లు కట్టడాలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4) : 3 లో



వచ్చిరాని వైద్యంతో చికిత్స చేస్తున్న ఆర్ఎంపీ

# చహాన్ ఆస్పత్రిలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

- చహాన్ ఆసుపత్రిలో పాప్స్మెర్,మామ్మోగ్రామ్ క్యాన్సర్ల స్క్రీనింగ్ కు 500 రూపాయల మినహాయింపు
- క్యాన్సర్ పై 15సం..ల అనుభవమున్న స్పెషలిస్ట్ ఉదయ్ కుమార్ చహాన్
- క్యాన్సర్ వల్ల అధికంగా మరణిస్తున్న... ప్రజలు
- రొమ్ము , గర్భాశయం క్యాన్సర్లను ముందుగా గుర్తించడం..



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 04): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా క్యాన్సర్ ముందస్తుగా గుర్తించడం వాటిలో ముఖ్యపాత్ర తొలి దశలో క్యాన్సర్ దాదాపు 200 రకాల్లో వస్తున్న విధానాన్ని ప్రజలకు అవగాహన కలిగించాలని చహాన్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ క్యాన్సర్ వ్యవస్థలో దాదాపు 15 సంవత్సరాల అనుభవం ఉన్న స్పెషలిస్ట్ ఉదయ్ కుమార్ చహాన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి నగర్లో చహాన్ ఆస్పత్రి యజమాన్యం డాక్టర్ వినయ్ కుమార్ చహాన్, డాక్టర్ క్యాన్సర్ స్పెషలిస్ట్ ఉదయ్ కుమార్ చహాన్, డాక్టర్ గాయత్రి, డాక్టర్ భాగ్యలక్ష్మి లు సోమవారం నాడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఎందరో ప్రజలు వివిధ రకాల క్యాన్సర్ తో బాధపడి మరణించే వారి సంఖ్య అధికంతో ఉండడంవల్ల చహాన్ ఆస్పత్రిలో పాప్స్మెర్ క్యాన్సర్ స్క్రీనింగ్ 2వేలు నుండి 3 వేలు మామోగ్రామ్ క్యాన్సర్ స్క్రీనింగ్ 4వేలు నుండి 5వేలు వరకు తీసుకుంటున్న క్రమంలో చహాన్ ఆసుపత్రి యజమాన్యం వారం రోజులు రెండు స్క్రీనింగ్ టెస్టింగ్లకు మినయించి 500 రూపాయలకే కల్పిస్తున్న అవగాహన కార్యక్రమం ఏర్పాట్లో విలేకరుల




సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈవెంట్ క్యాన్సర్ వ్యాప్తి గురించి అవగాహన కల్పించడానికి ఒక అవకాశం మాత్రమే కాకుండా సాధారణ స్క్రీనింగ్ ముందస్తు జోక్యం ద్వారా వ్యక్తులు తమ ఆరోగ్యాన్ని చూసుకోవడానికి చర్యలు తీసుకోవడానికి పిలుపునిచ్చారు. తొలి దశలో వచ్చే క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించి వారికి మెరుగుపరచడంలో చహాన్ ఆసుపత్రి ముందు ఉంటదని పేర్కొన్నారు. నేడు నుండి పదవ తారీకు వరకు స్క్రీనింగ్ టెస్టకు మినయింపు 500 రూపాయలకే చేసి క్యాన్సర్ రోగి ఏ దశలో ఉందని తెలుసుకోవడం ఒక ప్రణాళిక రూపంలో ముందుకు సాగడం అన్నారు. ఆడవాళ్లకు రొమ్ము,గర్భాశయంలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండడమే కాకుండా దాదాపు 40 సంవత్సరాల నుండి పైపడే వ్యక్తులకు ఎవరికైనా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని స్క్రీనింగ్ టెస్ట్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకాలజి రంగాలలో తమ స్వంత అంతర్దృష్టులు మరియు అనుభవాలు విశ్వదీకరించారు.

# ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు రూ. 2.25కోట్లు మంజూరు

**మొదటిపేజీ తరువాయి...** మాడ్గుల మండలంలోని అందుగుల ఎస్సీ కాలనీలో రెండు పనులకు గాను 10లక్షల రూపాయలు, అన్నెబోయిన్పల్లి ఎస్సి కాలనీలో ఒక పనికి గాను 5లక్షలు, అంతంపేటలో ఒక్క పనికి గాను 5లక్షలు, అవురుపల్లిలో ఒక్క పనికిగాను 5లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా అప్పారెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో 5 పనులకు గాను 25లక్షలు, ఆర్కపల్లి ఎస్సీ కాలనీలో 3 పనులకు గాను 15లక్షలు, బ్రాహ్మణపల్లి ఎస్సి కాలనీలో 2 పనులకు గాను 10లక్షలు, చంద్రాయన్పల్లిలో ఒక్క పనికిగాను 5లక్షలు, దొడ్లపహాడ్లో ఒక్క పనికిగాను 5లక్షలు, ఫిరోజ్నగర్లో ఒక్క పనికిగాను 5లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అంతేగాకుండ గిరికొత్తపల్లి ఎస్సీ కాలనీలో 2పనులకు గాను10లక్షలు, ఇర్విన్ ఎస్సీ కాలనీల్లో 5 పనులకు గాను 25లక్షల రూపాయలు, కలకొండ ఎస్సీ కాలనీలో ఒక్కపనికిగాను 5లక్షలు, కొత్త బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో 2 పనులకు గాను 10లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా కొల్కులపల్లి ఎస్సీ కాలనీలో 4 పనులకు గాను 20లక్షలు, మాడ్గులలో 3 పనులకు గాను 15లక్షలు, నాగిల్లలో 2 పనులకు గాను 10లక్షలు, నర్సాయపల్లి ఎస్సీ కాలనీలో 2 పనులకు గాను 10లక్షలు, నల్లజెర్వు ఎస్సీ కాలనీలో 2పనులకు గాను 10లక్షలు, నల్లవారిపల్లిలో ఒక్క పనికిగాను 5లక్షలు,రాందుగ్యాలలో ఒక్క పనికిగాను 5లక్షలు, సుద్ధపల్లి ఎస్సీ కాలనీలో 2 పనులకుగాను 10లక్షలు మొత్తంగా ఆయా గ్రామాల్లోసి ఎస్సీ కాలనీల్లో సిసి రోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 2కోట్ల 25లక్షల రూపాయల నిధులు మంజూరుచేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. మండలంలోని ఎస్సీ కాలనీల్లో సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బికెఆర్ వివరించారు.

# కన్నులపండువగా వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం





కడ్తాల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 03):కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామసమీపంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ధర్మకర్త వింజమూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి మక్తమాధారంతో పాటు సమీప గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు హాజరుకాగా మార్కెట్కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మముదిరాజ్ దంపతులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 2 నెలలుగా జీతాల్లేవ్...



**మొదటిపేజీ తరువాయి...** మున్సిపల్లో మొత్తం శానిటేషన్ సిబ్బంది 178 మంది ఉండగా, వాటర్మెన్, బిల్కలెక్టర్లు, కంప్యూటర్ఆపరేటర్లతో పాటు వివిధ విభాగాల్లో పని చేసే వారు సుమారు 250 మందికి పైగా ఉంటారు. వీరికి సాధారణ నిధుల నుండి కార్మికులకు నేరుగా అకౌంట్లో జమ చేయాల్సి ఉంటుంది. కాని గత రెండు నెలలుగా సాధారణ నిధులలో డబ్బులు లేని కారణంగా కార్మికుల జీతాలకు సంబందించి చెక్కులను ట్రెజరీకి పంపించి మున్సిపల్ అధికారులు చేతులు దులుపుకున్నట్లు తెలుస్తుంది.

కార్మికులు పస్తులుంటున్నారు...

ఉదయం లేచి పట్టణాన్ని శుభ్రం చేసే కార్మికులకు సమయానికి జీతాలు రాకపోవడంతో వారు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పండి. ఇంటి ఖర్చుల నిమిత్తం కార్మికులు అప్పులు చేయాల్సి వస్తుందని చెబుతున్నారు. జీతాలు ఎప్పుడొస్తాయని మున్సిపల్ అధికారులను అడుగగా ఫండ్ లేదు అంటూ నిర్లక్ష్యపు సమాదానం చెబుతున్నారని కార్మికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. జనరల్ ఫండ్ లేకపోవడంతో చెక్కులను ట్రెజరీకి పంపించామంటూ మున్సిపల్ అధికారులు రెండు నెలలుగా ఇదే మాట చెబుతున్నారని కార్మికులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రెండు నెలల జీతాలను వెంటనే వేయాలని పారిశుద్ధ్య కార్మికులు కోరుతున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 04) : మండలంలోని తిప్పాయిగూడ గ్రామంలో మంగళవారం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 250 మందికి ఉచితంగా రక్త పరీక్షలు, బిపి, షుగర్, ఎక్స్రే, ఇసిజి, కంటి పరీక్షలు చేసి అద్దాలు కూడా పంపిణీ చేయడం జరిగిందని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చందన, నరేష్, భక్తసింగ్, మనోజ్ఞ, సంపత్, మాజీ సర్పంచ్ చివిరాల పాండు, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, ఆశ్రయం పారామెడికల్ సిబ్బంది కుసుమ, స్వామి, సామేలు, నరసింహ, రవి,సొలొమోను తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్తో దేశానికి బంగారు భవిష్యత్తు

### మచ్చా సుధాకర్ రావు




జిల్లేడు చౌదరి గూడ,ఫిబ్రవరి4(మేజర్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశానికి బంగారు భవిష్యత్తు ఉంటుందినీ బీజేపీ చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చా సుధాకర్ రావు తెలిపారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఎదిర రాజు ఆధ్వర్యంలో మంగళ వారం మండల కేంద్రంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది పేదలు, రైతులు బడ్జెట్ అని అన్నారు. కార్య క్రమంలో నాయకులుకొనేరు శ్రీనివాస్,బోయ కురమయ్య, రాజు, అనీల్,గొల్ల రాజునల్ల ప్రభు,శ్రావణ్,రవీందర్ రెడ్డి,రామకృష్ణ,రవి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** మంగళవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లాలో నూతనంగా విదులలో చేరిన 34 మంది జూనియర్ అసిస్టెంట్ లకు అవగాహనా కార్యక్రమము ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో రెవెన్యూలో పని చేయటమంటే చాల బాధ్యతతో పని చేయాల్సిన అవసరముందని, రెవెన్యూ ఒక్కటే కాదు, ఇతర శాఖ లపై అవగాహనా కలిగి ఉండాలని, తెలంగాణా చట్టాలపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. భూ సమస్యలు ఉంటేనే ప్రజలు వస్తారని, వారు ఎందుకు వచ్చారు, ఏమి సమస్య ఉంది, అన్ని వివరాలు పూర్తి స్తా యిలో తెలుసుకొని ముందుకు వెళ్ళాల్సి ఉంటుందని అన్నారు. సి సి ఎల్ ఎ రూల్స్ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలలో అవగాహనా కలిగి ఉండాలని, ప్రజల సమస్యలను సానుకులతతో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ (రిటైరేడ్ ) సురేష్ పొద్దార్ రెవెన్యూ రికార్డ్స్, ఫైల్ సిస్టం, ఇనాం, ప్రభుత్వ భూమి, క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు, భూ రికార్డులు, తెలంగాణా వివిధ చట్టాల అమలు తీరుపై అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఎ ఓ ఫర్హీన , జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ దాదాను... మరిపిస్తున్న ఆర్ఎంపీలు



గుండ్ల పోచంపల్లిలో రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన చికిత్స షెడ్డు



రోగులకు వైద్య చికిత్స అందించడానికి
రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన ఆర్ఎంపీ

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4) : మండలంలోని పల్లె జనానికి ఎలాంటి జబ్బులు వచ్చిన ఆర్ఎంపీలే దిక్కవుతున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా పని చేయకపోవడమే. అందుబాటులో ఉండని ప్రభుత్వ వైద్యుల కంటే ఇంటి వద్దకు వచ్చి వైద్య సేవలు అందించే ఆర్ఎంపీలే వారి దృష్టిలో నయమనే భావన నెలకొంది. మండలంలోని చాలా గ్రామాల్లో పల్లె జనం ఇప్పటికీ ఆర్ఎంపీ వైద్యంపైనే ఆధారపడుతున్నారంటే వైద్య ఆరోగ్య శాఖ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఊరికి ఇద్దరు ఆర్ఎంపీ డాక్టర్లు గ్రామాలలో చలామణి అవుతూ వందలాది మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. మెడలో స్టెతస్కోప్ వేసుకుని చేయిపట్టి నాడి పరిశీలించి క్వాలిఫైడ్ వైద్యుల మాదిరిగా మందులు రాస్తున్నారు. పగలు - రాత్రిళ్లు అనే తేడా లేకుండా గ్రామాలలోని జనానికి అందుబాటులో ఉంటుండటంతో గ్రామస్తులు వారి వైపే చూస్తున్నారు.

**నిబంధనలు బేఖాతర్...:**

ఆర్ఎంపీ వైద్యులు కేవలం ఫస్ట్ ఏయిడ్ మాత్రమే చేయాలి. ఆ తరువాత రోగిని సంబంధిత వైద్యుల వద్దకు సిఫారస్ చేయాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఆర్ఎంపీ వైద్యులు పరిస్థితిని బట్టి వైద్యం అందిస్తున్నారు. జ్వరం, నొప్పులకు ఇంజక్షన్లు, వాంతులు, విరోచనాలకు గ్లూకోజ్లు పెట్టి గోలీలు ఇవ్వడం, గాయాలపాలైన వారికి కట్లు కట్టి చికిత్స చేయడం చేసేస్తున్నారు. కొన్ని పరిస్థితుల్లో వైద్యం చేయి దాటుతుండటంతో మొదటికే మోసం వచ్చిన పరిస్థితిలు మండలంలో ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. క్లినిక్ల పేరుతో ఆసుపత్రులు నిర్వహిస్తున్నా వైద్య ఆరోగ్య శాఖకు కనువిప్పు కలగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తుంది.

**ఈ పాపం వైద్యులదే...:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు దాదాపు 50 - 60 శాతం మంది మండల కేంద్రాలకు పరిమితమవుతున్నారు. వైద్యులు స్థానికంగా ఉండాలనే నిబంధనలు ఉన్నా అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకు ఉండాల్సి ఉన్నా కొందరు వైద్యులు నిర్ణీత సమయాన్ని పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. మధ్యాహ్నం లంచ్ తర్వాత చాలా మట్టుకు వైద్యులు అందుబాటులో ఉండటం లేదని వార్తలు కోడైకూస్తున్నాయి. ఇక అస్పత్రులలో వైద్యులుగా పని చేసే వారు ప్రైవేట్ క్లినిక్లు పెట్టుకుని రెండు చేతులా సంపాదిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక కొంతమంది విధులకు ఆలస్యంగా రావడం వచ్చిన గంటో, రెండు గంటలలో బాధ్యతలు నిర్వర్తించి లంచ్ అంటూ ఓ గంట వృధా చేయడం ఆ తర్వాత టప్పా సర్దేయడం చేస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పీహెచ్ సీలు, సబ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు చేయాల్సిన డీఎంహెచ్ఓ జిల్లా కేంద్రాలకే పరిమితం కావడం కూడా వీరి ప్రవర్తనలో మార్పు రాకపోవడమేనని తెలుస్తుంది. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మండల కేంద్రాల్లో, సబ్ సెంటర్లపై ఫోకస్ పెట్టి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తుంది.

(నోట్ : విస్తుపోయే విషయాలతో నేడు మరో కథనం)

# ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



గోడౌన్‌ను సందర్శించిన దృశ్యం.

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04)ః జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారము సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. రిజిస్టర్ల ను పరిశీలించి సంతకాలు చేశారు.. కలెక్టర్ గారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తహసిల్దార్ లక్ష్మినారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ హాలి,, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# కుల్కచర్ల నుండి తిరుపతి పాదయాత్రగా బయలుదేరి వెళ్లిన భక్తులు



తిరుపతి కాలినడకన బయలుదేరి వెళ్తున్న భక్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః కుల్కచర్ల మండలం నుండి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు మంగళవారం కుల్కచర్ల నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి పాదయాత్రగా భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి యొక్క దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్తామని చెప్పారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూర్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్రగా బయలుదేరిన భక్తులు బాలకృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీసీల కులగణన శాతం తక్కువ చేయడం సరైనది కాదు

- ప్రభుత్వం బీసీల ఎన్నికలల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి : అఖిలపక్షపార్టీలు



ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

యాలాల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః మండల కేంద్రంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో బీసీ కులగణన జరిగిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి పక్ష పార్టీ నాయకులు,బీసీ నాయకులు బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్ రెడ్డి,ఆకుల బస్వరాజ్, సిపిఎం మండల కార్యదర్శి యు. బుగ్గప్ప,బీజేపీ మండల అధ్యక్షులు దేవనూర్ మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణచివేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. 2014లో బీసీలు 52శాతంగా ఉండగా 2024లో 46శాతంకు చేరిందని ప్రభుత్వం లెక్కలు చూపిస్తుందని,ఈ పదేండ్లలో బీసీలు ఎలా తగ్గుతారని ప్రశ్నించారు.రిజర్వేషన్లను కాపాండేందుకు 7శాతం ఉన్న ఓసీల జనాభాను 15.79శాతంకు పెంచారని విమర్శించారు.2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు ఉండగా 2024లో కేవలం 4 కోట్లుగా పెరిగి 3.54 కోట్ల జనాభా ఉన్నట్లు ప్రకటించడంలో అంతర్యేమిటి అని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం చూపిన లెక్కలు నిజం చేస్తున్నాయన్నారు.ఎన్నికల కోసం ప్రభుత్వం తప్పుడు లెక్కలు ప్రకటించిందని ధ్వజమెత్తారు. 4 కోట్లకు పైగా ఉన్న తెలంగాణ జనాభాలో బీసీలు 60శాతంకు పైగా ఉంటారని అన్నారు. రాష్ట్రంలో మరోసారి బీసీల కులగణన చేపట్టి తీరాలన్నారు. 100శాతం లెక్కలు చేసిన తరువాతే క్యాబినెట్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలనని అన్నారు.బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార్,చిన్నరెడ్డి పటేల్,కాంగ్రెస్ జెక్కేపల్లి మహిపాల్ యాదవ్,తదితరులు ఉన్నారు.

# లక్ష డబ్బులు.. వెయ్యి గొంతులు

## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మండల ఐక్య సంఘాల ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల
- గోడ పత్రిక విడుదల చేస్తున్న మండల నాయకులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04): లక్ష డబ్బులు.. వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కుల్కచర్ల మండల కేంద్రంలోని ఐక్య సంఘాల ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 7న ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి మండలం నుండి అధికంగా తరలివలి విజయాంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మండల నాయకులు గాదె మహిపాల్, జోగు వెంకటయ్య గౌడ్, జానకిరామ్, హరికృష్ణ, చంద్రలింగం, ఆనందం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, జిల్లా నాయకులు జంబు వెంకటయ్య, గుండుమల్ల బందయ్య, సలదరులు నాగని బిచ్చన్న, అధికార ప్రతినిధి మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగవైభవంగా రథసప్తమి వేడుకలు



యాలాల మేజర్ న్యూస్:(ఫిబ్రవరి 04)

మండలం పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన జుంటుపల్లిశ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ రామచంద్ర స్వామిని ప్రత్యేక అలంకరి ంచి పూజలు నిర్వహించారు.ఆలయంలో అంగరంగవైభవంగా రథసప్తమి వేడుకలు పెద్దకోట జుంటుపల్లి గ్రామం నుండి ఊరేగింపుగా దేవాలయం వరకు స్వామి వారి మూలమూర్తులను దర్శించుకుని పూజలు చేశారు.సాయంత్రం హనుమంత వాహన సేవపై ఆలయ వీధుల్లో అర్చకులు ఉరేగిస్తారు. ఇదిలా ఉండగా రథసప్తమి పురస్కరించుకొని అనేక పురాణ గాథలు ఉన్నట్లు పలువురు పండితులు చెప్తున్నారు. నిజానికి సూర్యుడే మనకు కనిపించే దేవుడు. ఆయన వల్లనే నేలపై జీవరాశులు మనగలుగు తున్నాయి. భౌతిక దృష్టికి గోచరించని సూర్యుని విశిష్టతలను మన ధర్మం గుర్తించి కొనియాడింది. సూర్యారాధన అత్యంత ప్రాచీన సంప్రదాయం. లోకరక్షణ కోసం సూర్యుడు రథాన్ని అధిరోహించిన రోజు రథసప్తమి. ఆరోగ్యం,ఐశ్వర్యంతో పాటు దేనిని కోరేవారైనా సూర్యుని ఆరాధించాలని చెబుతారు.ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో రాజేందర్ రెడ్డి,ఆలయ చేర్మెన్ శ్యాంసుందర్ రావు, ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు, డాక్టర్ రవీందర్ రావు, రాఘవేందర్ రావు, హన్మంత్ రావు, జుంటుపల్లి భజన మండలి భక్తులు, ఒగ్గుడోలు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

▶▶ మండలానికి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఒకకోటి 4950 లక్షలు మంజూరు

▶▶ విలేకరుల సమావేశంలో వెల్లడించిన కాంగ్రెస్ నేతలు



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13నెలలు గడువకముందే కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తూ ప్రజాభిమానాన్ని చురగొంటున్నట్లు మండల కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నందిగామ మండలానికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఒక కోటి 4950 లక్షలు మంజూరుచేసినట్లు వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నందిగామలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మెంతల అంతయ్యతో కలిసి కాంగ్రెస్ మండలఅధ్యక్షులు జంగ నర్సింహ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లు పరిపాలించినప్పటికి నందిగామ మండలాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడుస్తుండగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు, నిర్మాణాల కోసం నిధులను మంజూరుకావడం జరిగిదని వారు తెలిపారు. రాబోవు నాలుగు సంవత్సరాలలో గ్రామాలలో ఉన్న అన్ని సమస్యలు తీర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి కృషివల్ల మండలానికి భారీగా నిధులు రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజులలో మండల అభివృద్ధికి నాయకుల అందరం కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ. షాద్‌నగర్ మార్కెట్ డైరెక్టర్ చింతలపల్లి నర్సింహ్మ, నాయకులు సి.బాలరాజు, జాంగారి రాములు, శివగల అనిల్, కృష్ణ, చిన్నంతరగారి మల్లేష్. బొమ్మగల నర్సింహ్మ, కేశమౌని రామచంద్ర, శివగల్ల సుమన్, జంగయ్య, రమేష్., మహేష్., నవీన్, బొమ్మగల్ల .లింగం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వయంభూ శివాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు

★వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): మాడ్గుల మండల కేంద్రం సమీపంలోని పెద్దమాడ్గుల శివారులో ఉన్న స్వయంభూ శివాలయం పునఃనిర్మితమై మూడేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో తృతీవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నేతలు సూధిని శరత్‌రెడ్డి, సూధిని శ్రవణ్‌రెడ్డి, ఆలంపల్లి సురేష్‌గుప్త, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గర్భగుడిలో శివలింగానికి ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి దంపతులతో పాటు టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, పలువురు నాయకులు, ఆలయకమిటి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూధిని లక్ష్మారెడ్డి, ఆలయకమిటి సభ్యులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల తిరుపతిరెడ్డి, బత్తుల వెంకట్‌రెడ్డి, జగత్‌రెడ్డి, కల్లు భూపాల్‌రెడ్డి, కల్లు ముచ్చపురెడ్డి, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ హర్షించదగ్గ విషయం

**క్రమశిక్షణ కమిటీ సంఘం కమిటీ సభ్యులు బోస్పల్లి ప్రతాప్**




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 04) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ హర్షించదగ్గ విషయమని బిజెపి క్రమశిక్షణ సంఘం కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు.ఇటీవల జరిగిన సమావేశంలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించడం వలన మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో లాభం చేకూరూతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ బచ్చిగళ్ళ రమేష్,తూల నరసింహ గౌడ్, కొత్త రాం రెడ్డి, అర్జున్ గౌడ్, పలుసా శ్రవణ్ గౌడ్ , బాలకృష్ణ గౌడ్, బిక్షపతి, కొంతం బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విశాల్, సూరి, కుంభం శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా రథసప్తమి సేవలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 4)ః రథసప్తమి సందర్భంగా మంగళవారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయంలో సప్త వాహన సేవలు కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి వారు సూర్యప్రభ, హంస, సింహ, శేష, గజ, హన్మంత గరుడ వాహనాలపై భక్తులకు దర్శనించారు. సప్త సేవలో పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో దేవాలయం మార్మోగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు వామనచార్యులు, పూజారి కన్న, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**– బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముంగి జైపాల్‌రెడ్డిలు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04) : మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సంతోషంగా ఉండాలని ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మంచిరేవుల గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతరలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మల్లన్న స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మల్లన్న స్వామి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలన్నారు. పిల్ల పాపలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మెన్‌వేణుగౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04):జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామంలో పోచమ్మ అమ్మవారి ఆలయానికి చుట్టూ ఇరువైపులా ప్రహరీ గోడను నిర్మించేందుకు రాజేంద్రనగర్ కు చెందిన వేముల మల్లేష్ ముందుకు వచ్చారు. స్థానిక మాజీ కౌన్సిలర్ బుడుమల యాదగిరి మంగళవారం ఆలయ ప్రహరీ గోడను నిర్మించే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బుడమల యాదగిరి మాట్లాడుతూ. గ్రామంలో అమ్మవారి ఆలయానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన దాతకు అమ్మవారి ఆశీస్సులు సదా ఉండాలని కోరుకున్నారు. అలాగే అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు, బోనాల పండుగకు ఇబ్బందులు లేకుండా,ఆలయ చుట్టూ ప్రహరీ గోడ ఉండడంతో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్మాణం చేపడుతున్నట్టు యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నరసింహ రామారావు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం





ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04) ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం భక్తిశ్రద్ధలతో రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారి రథాన్ని గ్రామంలోని ప్రధాన వీధిలో తాడుతో లాగి ఊరేగింపు నిర్వహించి భక్తులు తమ మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవంలో పాల్గొన్న ఎస్సై వెంకటేష్ ను ఆలయ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ ఆధార్ కేంద్రం : స్థానిక ప్రజలకు తప్పని తిప్పలు




ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రం మూతతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలల్లో, బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలన్నా తదితర వాటికి ఆధార్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది.ఆధార్ మండల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే లక్ష్యంతో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ నిర్వాహకుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది. ఆధార్ కేంద్రం మండల తహసిల్దార్ కార్యాలయం పక్కనే ఓ ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేసినప్పటికీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఉందని ధీమాతో పనులు మానుకొని మండల పరిధిలోని ప్రజలు ఆధార్ సెంటర్ కు ఎంత ఆశగా వచ్చి వచ్చి చూడగా మూత ఉండడంతో వెనుతిరిగి వెలుగుతున్నారు. నిర్వాహకుల సమయపాలన లేకపోవడంతో ఎప్పుడు తీరుస్తారో అని ఆశతో చెట్ల కింద పడి కాపులు కాస్తున్నారు.తెరిచినా తరువాత ఎంతో ఆశతో వెళితే ఆపరేటర్ సరిగా లేక పని చేయడం లేదని సాకులు చెబుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.దీంతో కొందరు రవాణా ఖర్చులు పెరిగిన సరే వికారాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లి మార్పులు చేర్పులతో పాటు కొత్తవి తీసుకుంటున్నారు.దీంతో ప్రజల సమయం వృధా కావడమే కాకుండా ఆర్థికంగా కూడా భారం పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మండల తాహసిల్దార్ సాజిదా బేగం ను వివరణ అడగగా ఆధార్ సెంటర్ మీసేవ కేంద్రం నిర్వాహకులు ఒక్కరే కావడంతో వారు తీసుకునే డబ్బులకంటే ఎక్కువ గా వసూలు చేస్తున్నారని, ఎప్పుడు ఆధార్ సెంటర్ పనిచేయడం లేదని గత రెండు రోజుల క్రితం ప్రజలు మా దృష్టికి తీసుకురావడంతో ఆర్ఐ ని ఎంక్వయిరీ చేయమని చెప్పానని ఆమె తెలిపారు. ఎంక్వయిరీ తర్వాత సంబంధిత అధికారులకు పంపుతామని ఆమె తెలిపారు.

# పెద్దేముల్ మండలంలో యన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు పనులు జోరు

● పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు కట్

● పంచాయతి రాజ్ ఏఈ వినోద్ కుమార్

పెద్దేముల్, మేజర్న్యూస్(పిబ్రవరి 04): పెద్దేముల్ మండలంలో యన్ఆర్ ఈజీఎస్ సీసీ రోడ్డు పనులు జోరందుకున్నాయి.పెద్దేముల్ మండలానికి యన్ఆర్ఈజీఎస్ కింద గ్రామాలల్లో సీసీ రోడ్లు వేయుటకు ప్రభుత్వం రూ. 2కోట్ల 95లక్షల నిధులు మంజూరు చేసింది.అట్టి పనులను త్వరలో పూర్తి చేయిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మండలంలోని కొండాపూర్లో రూ. 5లక్షల తో, కందనెల్లిలో రూ. 6లక్షలతో, బండపల్లిలో రూ. 4లక్షలతో, నెల్లితగ్గతండాల్లో రూ. 2లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని మండల పంచాయతి రాజ్ ఏఈ వినోద్ కుమార్ తెలియచేశారు. మిగిత గ్రామాలల్లో త్వరల్లో ప్రారంభం అయ్యోలా చర్యలు తీసుకుంటామన్నారు. చేపడుతున్న సీసీ రోడ్డు పనులు నాణ్యత తప్పకుండా ఉండాలన్నారు.పనుల్లో నాణ్యత లేదని ఎవరైన పిర్యాదు చేసిన, నాసిరకంగా పనులు ఉన్నాయని తెలసిన బిల్లులు కట్ చేయడం జరుగుతుందన్నారు.


పెద్దేముల్ మండల కొండాపూర్లో యన్ఆర్ఈజీఎస్ నిధులతో వేస్తున్న సీసీ రోడ్డు

# తాండూరులో ధూమ్ ధామ్గా జరిగిన మెగా మోటి వేషన్ ప్రోగ్రామ్

● యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటికీ తేవాలి

● నర్సిములు సేవలు సూపర్ ● అతిథి బాల చంద్ర వెల్లడి



మాట్లాడుతున్న విశిష్ట అతిథి బాల చంద్ర

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 04)ః యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజ సేవకు ఉపయెగించాలి అని అభయ పౌండేసన్ వ్యవస్థాపకులు సి, ఎస్, బాల చంద్ర పేర్కొన్నారు యువతరం అనుకుంటే ఏదైనా సాధిస్తారు అని, చెడు మార్గంలో వెళ్లకుండా సక్రమార్గంలో వెళ్ళాలి అని ఆయన అన్నారు. అభయ పౌండేసన్ సౌజన్యంతో ఎల్ ఎన్ ఆర్ యువ సేన ఆధ్వర్యంలో మంగళవారం నాడు తాండూరు పట్టణంలోని పీపుల్స్ కళాశాలలొ మెగా మోటివేషన్ కార్యక్రమంను ధూమ్ ధామ్గా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన బాల చంద్ర యువత మేలుకొల్పు కోసం ఎన్నో విషయాలు చెప్పారు. యువత ఎలాంటి అశ్రద్ధ చేసిన అనర్ధ లు వస్తాయి అని చెప్పారు. ఎప్పుడు అలార్ట్గా ఉండాలి అని అన్నారు. లొంకా నర్సిములు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలొ లొంకా నర్సిములుతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దారసింగ్, ఉత్తమ్ చందు, వివిధ కళాశాల లకు చెందిన యువతీ, యువకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీహార్ రాష్ట్రానికే భారీ కేటాయింపులు

● కేంద్ర బడ్జెట్లో ఉద్దేశపూర్వకనే మన రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం

● కాంగ్రెస్ తాండూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసింద ని తాండూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టి అనిల్ కుమార్ విమర్శించారు సోమవారం తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్ లో ధర్నా నిర్వహించారు బిజెపి డౌన్ డౌన్ నిర్మల సీతారామన్,మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారు. దేశవ్యాప్తంగా అమలు చేసే సాధారణ పథకాలకు తప్ప తెలంగాణ రాష్ట్రానికి వివిధ పెండింగు ప్రాజెక్టుల కోసం కేంద్రం బడ్జెట్ లో నిధులు విడుదల చేయలేరు అని పేర్కొన్నారు దేశానికి తెలంగాణ రాష్ట్ర ఆదర్శంగా ఉన్న బిజెపి ప్రభుత్వం మొండి వైఖరితో బడ్జెట్లో మొండి చెయ్యి అందించిందని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డి ఆదేశాల అనుసారంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే పలు రకాల ధర్నాలు నిర్వహించి బిజెపి మెడలు విరిచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, బషీరాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ ఎన్ఎస్యుఐ అద్యక్షులు, రవి, రఫిక్, రామకృష్ణ,, ప్రవీణ్, చరణ్, హరీష్ గౌడ్, సునీల్, ప్రశాంత్, జగదీష్ పాల్గొన్నారు.




# ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణపై సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మంగళవారం భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ప్యారడైస్ జంక్షన్ నుండి శామీర్పేట్ ఔటర్ రింగ్ రోడ్ రహదారి వరకు రాజీవ్ రహదారి (రాష్ట్ర రహదారి – 01) మీదుగా నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ కోసం అవసరమైన భూముల స్వాధీనంపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ అధికారి కె. శంకర్ కుమార్, శామీర్పేట్ తహసీల్దార్ యాదగిరి రెడ్డి, అల్వాల్ తహసీల్దార్ రాములు తదితరులు పాల్గొన్నారు.పునరావాస, పునరుద్ధరణ (ఆర్–ఆర్) అర్హతల జాబితా, ప్రామాణిక బదిలీ పత్రం (ఎస్డీఆర్) తయారీ పురోగతి, స్వాధీన భూముల వినియోగ సర్వే అంశాలపై సమీక్ష నిర్వహించారు.భూసేకరణను వేగవంతం చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అన్నోజిగూడ ఫ్లైఓవర్ వద్ద కారులో మంటలు


కారులో మంటలు చెలరేగుతున్న దృశ్యం.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(ఫిబ్రవరి 04) : ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రాజు వర్మ తెలిపిన ప్రకారం..గచ్చిబౌళికి చెందిన సాయి తన నలుగురు మిత్రులతో కలసి కొమురవెల్లి పుణ్యక్షేత్రానికి ఘట్కేసర్ మీదుగా వెళ్లుతుండగా అన్నోజిగూడ వంతెన పైకి రాగానే కారులో ఒక్కసారిగా మంటలు చెలరెగాయి. కారు డ్రైవర్ అప్రమత్తమై మిత్రులతో కలిసి బయటపడ్డారు. కారులో ఉన్నవారికి ఎవరికి హాని జరగలేదని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

● మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి


సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః

గ్రామిణ ప్రాంతాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ఘనపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ. 5లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిగి నియోజకవర్గంలో ప్ర తి ఒక్క గ్రామంలో సిసి రోడ్ నిర్మించాలనే ఉద్దేశంతో రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి గ్రామాలలో సిసి రోడ్డు పనులు ముమ్మారంగ జరుగుతు న్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, స్థానిక నాయకులు గజ్జి చిన్నయ్య, గజ్జి బాలయ్య, మేకల అంజి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ సేవలకు పారదర్శకత

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04) : ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేసి.. సామాన్యులు కూడా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిర్భయంగా ఫిర్యాదు చేసే వాతావరణాన్ని కల్పించిన పోలీసుశాఖ.. మరో అడుగు ముందుకేసింది. ఏకంగా ఆ శాఖలోని అధికారుల పనితీరు ఎలా ఉందో ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్ రూపొందించింది. ఈ యాప్‌తో కూడిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసింది. స్టేషన్‌కు వచ్చిన వారి నుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది.

- వారి పనితీరుపై అభిప్రాయ సేకరణ
- ప్రత్యేక యాప్ రూపొందించిన అధికారులు
- ప్రతీ పోలీస్ స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు
- స్కాన్ చేస్తే డీజీపీ కార్యాలయానికి చేరనున్న ఫిర్యాదు




★క్యూఆర్ కోడ్ ఏర్పాటు..
పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారితో అధికారులు, ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరుపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయి. తమకు న్యాయం చేయడం లేదని పలువురు నేరుగా ఎస్పీకి ఫిర్యాదులు చేసిన సంఘటనలు ఉన్నాయి. వీటిలో కొందరు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ పనితీరుపై అభిప్రాయాలను తీసుకొని మరింత మెరుగైన సేవలు అందిస్తామని అధికారులు చెబుతున్నారు. పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్, వెయిటింగ్ హాల్, ఎస్సై రూం, రైటర్ రూం వద్ద క్యూర్ కోడ్ పోస్టర్లు అతికించారు. పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను పోలీస్ స్టేషన్‌కు వచ్చే దరఖాస్తుదారులకు కనిపించేలా ఏర్పాటు చేశారు.

★ ప్రజాభిప్రాయ సేకరణ ఇలా..
న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారిని కొందరు అధికారులు పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఇబ్బందులకు గురిచేయడం వంటి జాప్యంపై దరఖాస్తుదారులు నేరుగా క్యూఆర్ కోడ్ ద్వారా వారికి ఎలాంటి పరిస్థితి ఎదురైందనే వివరాలను స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశం ఉంటుంది. స్టేషన్‌కు రాగానే స్పందించి భరోసా కల్పించినా.. అభిప్రాయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా తెలుపవచ్చు. ప్రధానంగా ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఈ-చలాన్, పాస్‌పోర్ట్ ధ్రువీకరణ తదితర అంశాలపై పోలీసులు వ్యవహరించిన తీరుపై వారి అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే ఒక ఫాం వస్తుంది. దానిలో వివరాలు నమోదు చేయాలి. ఫోన్‌లో టైప్ చేయడం రాని వారు వాయిస్ మెసేజ్ ద్వారా కూడా తమ అభిప్రాయాలను తెలిపే వీలుంటుంది.

★ పారదర్శక సేవల కోసం..
ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి సదరు అధికారుల పనితీరును తెలిపేందుకు, ఫిర్యాదు చేసినా.. అభినందించినా వెంటనే పోలీస్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి వెళ్తుంది. గతంలో ఫిర్యాదుదారులతో పోలీసులు వ్యవహరించిన తీరును రాష్ట్ర కార్యాలయం నుంచి నేరుగా ఫోన్ చేసి ఫీడ్‌బ్యాక్ తీసుకునే వారు. దానికి భిన్నంగా ఇప్పుడు బాధితుడే నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. తరుచూ ఫిర్యాదులు ఎదుర్కొనే అధికారులపై చర్యలు తీసుకోవడం, బాగా పనిచేసిన వారిని అభినందించేందుకు ఈ పద్ధతి దోహదపడుతుంది.

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**సీఐ మధు**



పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పోలీస్ శాఖ గురించి, పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు సరైన ఆదరణ లభిస్తోందా? ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. స్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్, వెయిటింగ్ హాల్, ఎస్సై రూం, రైటర్ రూం వద్ద క్యూర్ కోడ్ పోస్టర్లు అతికించడం జరిగింది. మండల ప్రజలు ఈ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ శాఖకు సహకరించాలి.

## తెలంగాణ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు సత్కారం




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): తెలంగాణ కుమ్మర సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు ఎగిరిశెట్టి శశివర్ధన్‌ప్రజాపతి, రాష్ట్ర నాయకులు సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతిల ఆధ్వర్యంలో మంగళవారం వనస్థలిపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ప్రజాపతి, మాడ్గుల పూర్వపు ఎస్.హెచ్.ఓ గిరీష్‌కుమార్ మంగళవారం వనస్థలిపురం ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓగా గిరీష్‌కుమార్ మాడ్గుల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అదుపుకు చేపట్టిన చర్యలను సి.ఐ శ్రీనివాస్‌ప్రజాపతికి వివరించినట్లు తెలిపారు. పోలీసు అధికారులను సత్కరించినవారిలో నాయకులు వినయ్‌గౌడ్, మేగావత్ శ్రీనివాస్‌నాయక్ తదితరులు ఉన్నట్లు వారు వివరించారు.

## కేంద్ర బడ్జెట్ అద్భుతం

**కిసాన్ మోర్చ నాయకులు సుదర్శన్ యాదవ్**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 4): 2025-26 కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉందని రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ... 12 లక్షల వరకు ఆదాయం పన్నులేదని,తద్వారా మధ్యతరగతి ,వేతన జీవులకు ఊరటపొందారని అన్నారు.రైతులకు రుణ పరిమితి 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం హర్షణీయమని తెలిపారు.రైతులను సంతృప్తి పరిచే చర్యలో భాగంగా కిసాన్ ధన్ దాన్య యోజన ద్వారా గ్రామీణ రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు.సామాన్యులకు కూడా విమాన చార్జీలు అందుబాటులోకి తెచ్చి విమానాశ్రయాలను కొత్తగా నిర్మించటం ప్రశంసనీయమని పేర్కొన్నారు.దూరదృష్టిగల సమర్ధవైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని, స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలో బడ్జెట్ నిలిచిపోతుందని సుదర్శన్ యాదవ్ అన్నారు.

## మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అక్రమం




జిల్లేడు చౌదరి గూడ, ఫిబ్రవరి4(మేజర్ న్యూస్): పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కు పిలుపు నిచ్చిన తాజా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేయడం అక్రమమని విమర్శించారు. చలో హైదరాబాద్ కు రాష్ట్ర కమిటీ పిలుపు నివ్వడంతో మంగళ వారం ఫరూఖ్ నగర్ మండలం లోని పలువురు మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా మొండి వైఖరి అవలంభిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామ పంచాయతీలకు రూపాయి ఇవ్వలేదని విమర్శించారు.కనీసం సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వడం లేదని చెప్పారు. గ్రామాల్లో పనులు జరగడం లేదని అన్నారు. అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే బిల్లులు చెల్లించకపోవడం అన్యాయమని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలోమేదిగడ్డ బాబురావు,అరుణమ్మ, ప్రతాప్ రెడ్డి,రాణీ శ్రీశైలం, ప్రేమ్ కుమార్, రవి, మహబూబ్ బీ అక్రమ్,కిష్టమ్మ, మల్లేష్ అన్నారు. అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్ లకు బీ ఆర్ ఎస్ నాయకులు పడకంటి వెంకటేష్,మాజీ ఎంపీటీసీ లు రాములు, ప్రమోద్ రావు,,నాయకులు అంకం శేఖర్,వెంకటేష్ గుప్త,గణేష్,నరేష్ గౌడ్,బాలు నర్సింలు తదితరులు మద్దతు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షుడు వడ్ల అరవింద్‌చారికి ఘనసత్కారం



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): భారతీయ జనతాపార్టీ నందిగామ మండల నూతన అధ్యక్షులుగా నియమితులైన వడ్ల అరవింద్‌చారిని మంగళవారం ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు నక్కల అశోక్ ,మంగలి మల్లేష్ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్ నూతన అధ్యక్షులు అరవింద్‌చారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నర్సప్పగూడ గ్రామానికి చెందిన వ్యక్తికి అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషంగా ఉందని , మండలంలో బిజెపి బలోపేతానికి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ మద్దతు అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండ కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంకిరాల నర్సింహ్మ, మాజీ ఎంపీటీసీ కాట్న సురేందర్, మంగళి లక్ష్మణ్, బుగ్గ యాదయ్య, మహేందర్,కుమార్, బుగ్గ రాజు, యాదగిరి, రమేష్, రమేశ్, శ్రీకాంత్,ఆంజనేయులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాబితాల్లో వివరాలన్ని పరిశీలించుకోవాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి4): రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం త్వరలో జరుగనున్న 13ఎంపీటీసీలకు ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శైలజారెడ్డి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులతో అనుబంధ ఓటర్ల జాబితాను సంబంధించి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు అయిన సిరిగిరిపుర్ ఎంపీటీసీ పైన ఏమైన అభ్యంతరాలు స్వీకరించటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఓటర్ల అన్ని వివరాలను జాబితాల్లో సమగ్రంగా పరిశీలించుకోవాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ నవత,పర్యవేక్షకులు పద్మశ్రీ, వివిధ పార్టీల అధ్యక్షులు ,కార్యదర్శులు తదితరులు

# పీహెచ్‌సీ మరమ్మతు పనులను చేపట్టాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశాలు



అంగడిరైచూర్ పీహెచ్‌సీలో మందులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, ఫిబ్రవరి 4 (మేజర్‌న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఇన్‌పేషంట్, ల్యాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్‌లను పరిశీలించారు. భవనం లీకేజీలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు చేపట్టాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకనుగుణంగా లైట్లు, ఫ్యాన్‌లు సమకూర్చాలన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 7 ఉప ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేసిన మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ వైద్య పరీక్షలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంబడి కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, వైద్యులు బుష్రా, జ్యోతి, వైద్య సిబ్బంది ఉన్నారు.

**తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగించొద్దు**

తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగించకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల అధికారులతో పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కొడంగల్ నియోజకవర్గానికి ఇప్పటికే మంజూరైన పనులను ప్రారంభించాలన్నారు. అధికారులు ఉమ్మడి సర్వేలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. పనులు చేపట్టే క్రమంలో విద్యుత్,



కొడంగల్‌లో అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

తాగునీటి సరఫరాను నిలిపి వేసే ముందు మీడియా ద్వారా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాల మరమ్మతులతో పాటు విద్యుత్, పెయింటింగ్ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ కింద మంజూరైన అంగన్‌వాడీ, సమీకృత భవనాలు, ప్రహరీ నిర్మాణాలు, అదనపు తరగతి గదుల పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ.5 లక్షలలోపు సీసీ రోడ్డు పనులను చేపట్టాలని, గ్రామ కూడళ్లలో హైమాక్స్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమీక్షా సమావేశంలో కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ వసంత్‌నాయక్, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్‌మోహన్, ఈఈ చల్మారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ నీలావతి, ఆయా శాఖల డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

**మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల స్థల పరిశీలన**

కొడంగల్ పట్టణ శివారులో నిర్మించనున్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిశీలించారు. భవన నమూనా మ్యాప్‌ను పరిశీలించి నిర్మాణ పనులపై సూచనలు చేశారు. కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.



# మేడ్చల్ జిల్లాలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా నిర్వహణ

- ఎన్పిసిడిసిఎస్ ప్రణాళిక ద్వారా ఉచిత పరిశీలన
- క్యాన్సర్‌పై అవగాహన మానవహారం ద్వారా ప్రజల్లో చైతన్యంక్యాన్సర్ నివారణలో ముందస్తు పరీక్షలు కీలకం
- డాక్టర్ రఘునాథ స్వామి




కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాతున్న డిఎం హెచ్వో ..డా. రఘు నాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీడీఎఫ్‌డీ సమావేశ మందిరంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వస్తవ క్యాన్సర్ సంరక్షణ సంస్థ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం జిల్లాలో క్యాన్సర్ నియంత్రణ చర్యలు, ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి కీలకంగా నిలిచింది.క్యాన్సర్ ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చు డిఎం హెచ్వో డాక్టర్ టి. రఘునాథ స్వామి:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ... ఎన్పిసిడిసిఎస్ ప్రణాళిక ద్వారా క్యాన్సర్, మధుమేహం, గుండె జబ్బులు, మస్తిష్క ఆఘాతాలు (స్ట్రోక్) వంటి దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది అని పేర్కొన్నారు. క్యాన్సర్ ముప్పును తగ్గించడానికి ప్రతి వ్యక్తికి ముందస్తు పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా అవసరం అని తెలియజేశారు.

**ఎన్పిసిడిసిఎస్ ద్వారా ఉచిత పరిశీలన సదుపాయాలు:**

ప్రాంతీయ వైద్యాధికారులు డాక్టర్ శోభా రాణి (కీసర), డాక్టర్ మల్లిశ్వరి (మల్కాజిగిరి) మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మంగళవారం ఎన్పిసిడిసిఎస్ - ఆరోగ్య మహిళా కార్యక్రమాల ద్వారా 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 38 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 117 బస్తీ ఆసుపత్రులు, 70 గ్రామీణ ఆసుపత్రుల్లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి అని వివరించారు.నిపుణుల సూచనలు.

**క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తలు**

ఈ కార్యక్రమంలో సీడీఎఫ్‌డీ సంచాలకుడు ప్రొఫెసర్ ఉల్లాస్ కోల్తూర్ సీతారాం, బీఆర్ఐసీ-సీడీఎఫ్‌డీ డాక్టర్ వి. చతుర్వేది, స్వస్తవ క్యాన్సర్ సంరక్షణ వ్యవస్థాపకుడు డాక్టర్ రామచంద్ర మూర్తి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ సత్యవతి, డాక్టర్ రమేశ్ యేలగండుల (సెయింట్ థెరిసా ఆసుపత్రి), డాక్టర్ లీలా దిగుమర్తి (ఎమ్ఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి) తదితర నిపుణులు పాల్గొన్నారు. క్యాన్సర్ నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై వారు సూచనలు చేశారు:

★ తగిన పరిశీలన పరీక్షలు చేయించుకోవాలి 40 ఏళ్లు పైబడిన వారు ప్రాధాన్యత ఇవ్వాలి.

★ తగిన రోగ నిరోధక టీకాలు తీసుకోవాలి - ముఖ్యంగా హెచ్‌పీవీ టీకా ద్వారా గర్భాశయ క్యాన్సర్ నివారించవచ్చు.

★ ఆహార అలవాట్లలో మార్పులు తీసుకురావాలి- అధిక నూనె, కొవ్వు, సంక్లిష్ట ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించాలి.

★ నిత్యం వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం అవసరం.క్యాన్సర్ అవగాహన మానవహారం- ప్రజల్లో చైతన్యంకార్యక్రమం ముగింపు సందర్భంగా సీడీఎఫ్‌డీ కార్యాలయం నుంచి ఉప్పల్ కూడలి వరకు క్యాన్సర్ అవగాహన మానవహారం నిర్వహించారు. క్యాన్సర్ నుండి కోలుకున్న రోగులు తమ అనుభవాలను పంచుకున్నారు. బోగి ప్రకాష్, లలిత ధార వంటి వారు తమ కథనాలతో అందరినీ ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళికాధికారులు డాక్టర్ శ్రీదేవి (ఎన్‌సీడీ), డాక్టర్ గీత (ఎన్‌వీబీడీసీపీ), డాక్టర్ చంద్రకళ (ఎన్‌యూహెచ్‌ఎం), డాక్టర్ శౌషీల్య (ఎమ్‌సీహెచ్), డాక్టర్ రఘునాధ రావు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్), జిల్లా ఎన్సీడీ సమన్వయాధికారి ఉమాపతి రెడ్డి, ఇతర వైద్యులు, ఆశ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. క్యాన్సర్ పై అవగాహన -ఆరోగ్యమే ఆనందానికి మార్గంఈ సందర్భంగా డాక్టర్ టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు, ముందస్తు వైద్య పరీక్షలు తప్పనిసరి. క్యాన్సర్ వచ్చినా, తొందరగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు. అందుకే ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు

**క్యాన్సర్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత**

ఈ అవగాహన కార్యక్రమం జిల్లా ప్రజలకు క్యాన్సర్‌పై విలువైన సమాచారం అందించి, ఆరోగ్యంపై చైతన్యం కలిగించింది. ప్రతి గ్రామంలో, ప్రతి కుటుంబంలో ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను పెంచే దిశగా మేము కృషి కొనసాగిస్తాం అనే సంకల్పంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది.




## మాజీ సర్పంచ్ రాజిరెడ్డి హౌస్ అరెస్టు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04)ః సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం సీఎం మంత్రుల నివాసాల ముట్టడికి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఐకాస పిలుపు ఇవ్వడంతో మంగళవారం ఉదయం పోలీసులుమాజీ సర్పంచుల సంగం నాయకులు కె.రాజిరెడ్డిని దోమ మండల కేంద్రంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. సంఘం పిలుపుతో మాజీ సర్పచ్ లతో హైదరాబాద్ వెళ్ళవద్దు అని ఏఎస్ఐ చారి, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు రాజిరెడ్డి నీ కోరారు.బిల్లులు చెల్లించి సీఎం మాట నిలబెట్టుకోవాలి.కె రాజిరెడ్డి ప్రతిపక్ష హోదాలో సర్పంచుల పెండింగ్ బిల్లులపై ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి అని సర్పంచుల సంగం నాయకులు కె రాజిరెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు ఏడు వందల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని శాసన సభ సాక్షిగా సంబంధిత మంత్రి పేర్కొన్నారని ఏడాది గడిచిన రూపాయి బిళ్ళ కూడా సర్పంచులకి చెల్లించలేదని వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపుగా ఇరవై కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. చాలా మంది సర్పంచులు అప్పుల పాలు అయ్యారు పది వేల మందికి పైగా సర్పంచులకు రావాల్సిన బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు చేపట్టాలి అని మాజీ సర్పంచ్ల సంగం నాయకులు కె. రాజిరెడ్డి కోరారు.

## నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం




యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః తాండూరు పట్టణంలోని భాష్యం జూనియర్ కళాశాల యందు ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాండూర్ నియోజకవర్గం ఉద్యమకారులు ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ వివిధ పార్టీలకు అతీతంగా రాజకీయాలు లేకుండా కేవలం ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని అన్నారు,ఎలాంటి కక్ష సాధింపులేకుండా అందర్నీ కలుపుకుపోవాలని అన్నారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణంలో భాష్యం జూనియర్ కళాశాల యందు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం అందరూ రావాలని తెలిపారు.

## మృతు రాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ సంపత్ కుమార్

- సేవలో ముందంజలో ఉంటున్న డాక్టర్ సంపత్



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 04)ః పేద వర్గాల ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడంలో తాండూరు కు చెందిన డాక్టర్ సంపత్ కుమార్ ముందంజలో ఉంటున్నారు ఎవరైనా మృతి చెందితే వారికి ఆర్థిక సహాయం అందించడం, అలాగే శుభ కార్యక్రమాలకు కూడా చేయూత అందించడంలో డాక్టర్ సంపత్ కుమార్ ముందుగా ఉంటున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం లోని హన్మాపూర్ గ్రామానికి చెందిన బంకుల బుగ్గమ్మ అనే మహిళ మృతి చెందడంతో వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు అదే గ్రామానికి చెందిన యువకుల ద్వారా డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమం లొంకా వెంకట్, లొంకా రాములు, లొంకా కృష్ణ, శ్రీనివాస్, డీలర్ శ్రీనివాస్, అంజిలప్ప, యాదప్ప, రాములు, రాజు, తదితరులు ఉన్నారు.

# భూకంపాలపై ప్రజలకు అవగాహన

● భూమి కదలికలు సహజమే.. ఎలాంటి భయభ్రాంతులకు గురి కావొద్దు ● జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు



టేకులకోడ్‌లో అవగాహన కల్పిస్తున్న భూ భౌతిక పరిశోధన సంస్థ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డి.శశిధర్

కొడంగల్, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్): భూమిలో సహజంగా కదలికలు వస్తుంటాయని వాటి గురించి భయపడాల్సిన అవసరం లేదని భూ భౌతిక పరిశోధన సంస్థ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డి.శశిధర్ ప్రజలకు అవగాహన కల్పించారు. కొడంగల్ మండలంలోని ధర్మాపూర్, అన్నారం, అంగడిరైచూర్, రుద్రారం, ఉప్పర్‌పల్లి గ్రామాల్లో ఇటీవల భూ కంపాల శబ్దాలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు సమాచారం అందించారు. కొడంగల్ తహసీల్దార్ ఉన్నతాధికారులకు నివేదిక అందించడంతో మంగళవారం ఆయా గ్రామాల్లో శాస్త్రవేత్తలు పర్యటించారు. టేకుల్‌కోడ్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డి.శశిధర్ ప్రజలకు భూ కంపాల గురించి అవగాహన కల్పించారు. భూ కంపాలు సంభవించినప్పుడు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలని సూచించారు. భూకంపం వల్ల ఎలాంటి ప్రమాదం లేనప్పటికీ నివసించే కట్టడాలు బలంగా లేనప్పుడు అవి కూలిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అనంతరం భూకంపాలపై అవగాహన కోసం బుక్‌లెట్‌లను ప్రజలకు అందించారు. అంతకు ముందు కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో శాస్త్రవేత్తలకు కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ పూలమొక్క అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవి.సత్యనారాయణ, ఆర్ఐ రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శి చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రవేత్తలకు పూల మొక్క అందిస్తున్న కడా ప్రత్యేకాధికారి, తహసీల్దార్

# దేశ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్

● రూ.12లక్షల వార్షిక ఆదాయ పన్ను రద్దు
● గత ప్రభుత్వాలది అంకెల గారడి బడ్జెట్
● ప్రతిపక్షాలు బడ్జెట్‌పై రాద్ధాంతాలు చేయడం మానుకోవాలి
● మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 4)ః మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు రూ. 12లక్షల వార్షిక ఆదాయ పన్ను రద్దు చేసిన మోడీ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలందరికి ఉపయోగపడే బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదరిక నిర్మూలనకు, అట్టడుగు వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా మోడీ నాయకత్వంలో బడ్జెట్ అమలు చేయడం హర్షనీయమని, ప్రజలందరికి అనుకూలంగా బడ్జెట్ కేటాయించడం అభినందనీయమన్నారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు చేయడం సరికాదన్నారు. అన్ని రంగాల ప్రజలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ఉందన్నారు. గత ప్రభుత్వాలు అంకెల గారడితో బడ్జెట్ కేటాయించారని, మతాలను, కులాలను విడదీసే బడ్జెట్ కేటాయిస్తే మోడీ ప్రభుత్వం అన్ని మతాలను, కులాలను సమానంగా చూసే బడ్జెట్ కేటాయించిందన్నారు. విద్య,వైద్యం తదితర రంగాలకు ఉపయోగపడే బడ్జెట్ కేటాయించిందన్నారు. వచ్చే ఐదేళ్లలో దేశం ఆర్థికంగా 3,4 స్థానాలకు చేరుతుందన్నారు. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభం నెలకొన్న భారతదేశం అన్ని ర ంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు కంజర్ల ప్రకాష్, యువనాయకులు డా.మల్లారి వైభవ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, కృష్ణగౌడ్, బీజేవైఎం మండల కన్వీనర్ పత్తి సత్యనారాయణ, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బొబ్బిలి కుమార్, రమేష్, ఉమశంకర్, మల్గారి భార్గవ్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, జయసింహారెడ్డి, చాకలి శ్రీను తదితరులు ఉన్నారు.

# బషీరాబాద్ మండలం పరిధిలో వ్యక్తి దారుణ హత్య



బషీరాబాద్ మేజర్ న్యూస్ ఫిబ్రవరి 04): బషీరాబాద్ మండలం పరిధిలోని నావల్గా గేటు సమీపంలో పొలంలో వ్యక్తిపై దాడి. దడీ అంతటితో ఆగక రోడ్డు పక్కనే ఉన్న బండరాలతో మొహంపై కొట్టి చంపారు. ఈ ఘటన మంగళవారం రోజు ఉదయం నవల్గా గ్రామానికి చెందిన మాల శమప్ప అనే వ్యక్తి 39 సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తాగించి మొహంపై బండారాలతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. మంగళవారం ఉదయం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న బషీరాబాద్ ఎస్సై పి శంకర్, సంఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గడనస్థలానికి సిఐ నాగేష్ డిఎస్పి బాలకృష్ణారెడ్డితో సహా ట్రైనింగ్ ఎస్సై ల బృందం ఘటన స్థలానికి చేరుకొని క్షుణంగా పరిశీలించారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టానికి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.



## నవాండ్గి రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైల్లు ఆపాలి

● కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వీరన్న సోమన్నను కలిసిన శంకర్ స్వామి



కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వీరన్న సోమన్నకు వినతి పత్రం అందజేస్తున్న శంకర్ స్వామి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వీరన్న సోమన్నని శ్రీ శంకర్ స్వామిజీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు నవాండ్గి రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైల్లు ఆపాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ ఒక రైలు ఖచ్చితంగా ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచినట్లు తెలిపారు. మిగతా రైళ్ల విషయంలో కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నట్లు తెలిపారు. అనంతరం లక్ష గృహాలు లక్ష్మీ నిలయాలు కార్యక్రమంలో భాగంగా శ్రీ లక్ష్మీ అమ్మవారి విగ్రహాన్ని అందజేశారు. ఆయనతో పాటు ప్రభు స్వర్ణ లింగం, రవి కిరణ్ ఉన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి కళ్యాణం



దేప భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మహేశ్వరం, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 4):
మండలంలోని కోళ్ల పడకలు గ్రామంలో మంగళవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ్మా అండాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరికిషన్ గౌడ్ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి మాజీ ఎంపిటిసి హన్మగళ్ళ చంద్రయ్య, భాస్కర్ గౌడ్,అనంత రెడ్డి, కట్టెల శేఖర్, నరసింహ గౌడ్, సత్యనారాయణ బండ బిక్షపతి, ప్రభాకర్ రెడ్డీ,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడి చిత్రపటానికి పాలభిషేకం...



మణికొండ, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 4) ః పేదవారికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టడంతో మణికొండ మున్సిపల్ లోని మర్రిచెట్టు సర్కిల్ వద్ద భారత ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్య తరగతి వాళ్లకు ఉద్యోగులకు, చిరువ్యాపారులకు ఎంతో మేలు చేస్తూ 50లక్షల కోట్ల బడ్జెట్ ప్రవెశపెట్టడం దేశాభివృద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎం. రాఘవేరెడ్డి, మాజీ కో అప్షన్ మెంబర్ జె. లక్ష్మీ, రంగారెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి ఇందిరా, జిల్లా కార్యదర్శి శివ, రేఖ ఆనంద్‌రావు, ఎన్.గణేష్, ఈ. వెంకటేశ్వరరావు, ఓర్స్ మధ/, బి. శివకుమార్, ఏ. రాములు, సతీష్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడ సెల్ ఫోన్ షాపులో భారీగా సెల్ ఫోన్ల చోరి



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 04) : దుండగులు ఒక మొబైల్ దుకాణంలో చోరీ చేయగా, మరో దుకాణంలో చోరీకి యత్నించిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, షాప్ యజమాని తెలిపిన వివరాల ప్రకారం. పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ మెయిన్‌రోడ్డు పై షావోమి మొబైల్ దుకాణం దాని పక్కనే ఎస్ఎల్ఎన్ మొబైల్ దుకాణాలు ఉన్నాయి. మంగళవారం తెల్లవారుజామున ముందుగా దుండగులు ఎస్ఎల్ఎన్ దుకాణంలో చోరీకి ప్రయత్నించగా దుకాణం షెట్టర్ ఎంతకు తెరుచుకోకపోవడంతో పక్కనే ఉన్న మరో దుకాణం షావోమీ(ఎంఐ) మొబైల్ దుకాణం షెటర్ తొలగించి లోపలికి ప్రవేశించారు. 65 స్మార్ట్ ఫోన్లతో పాటు బ్రాండెడ్ ఫోన్ల సామాగ్రిని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. అంతేకాకుండ సీసీ పుటేజీల డీవీఆర్‌ను సైతం ఎత్తుకెళ్లారు. ఉదయం 8 గంటలకు దుకాణం షెట్టర్ సగం తెరిచి ఉందని స్థానికులు దుకాణం యజమాని మల్లేష్‌కు సమాచారం అందించారు. దీంతో అతను హుటాహుటిన దుకాణం వద్దకు చెరుకోని పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రాజువర్మతో పాటు డీఐ శ్రీనివాస్‌లు సిబ్బందితో అక్కడికి చేరుకోని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. షెట్టర్ తెరిచే సమయంలో దుండగులకు కాలుకు గాయమై రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. సీసీ పుటేజీల ఆధారంగా దుకాణంలో ఇద్దరు దుండగులు దొంగతనానికి పాల్పడారని నిర్ధారించుకున్నారు. రాచకొండ క్రైం డీసీపీ అరవిందబాబు సంఘటన స్థలానికి చేరుకోని క్లూస్ టీంను రప్పించారు. రూ.15 లక్షల విలువ చేసే ఫోన్లు, సామాగ్రి చోరీకి గురైందని దుకాణం యజమాని పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బిసి మహిళల అభ్యున్నతికి
# బిసి మహిళల ప్రతినిధులు ముందంజలో ఉండాలి

- ప్రతి గ్రామంలో నూతన కమిటీలను నియమిస్తాం
- జాతీయ బిసి కార్య వర్గ మెంబర్ రాజ్ కుమార్ వెల్లడి



నియామక పత్రం అందుకుంటున్న అనిత

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 04)ః బిసి మహిళల అభ్యున్నతికి బిసి మహిళ ప్రతినిధులు ముందంజలో ఉండాలి అని జాతీయ బిసి సంఘం కార్య వర్గ సభ్యులు రాజకుమార్ పేర్కొన్నారు బిసి సంఘంకు ప్రతి గ్రామంలో నూతన కమిటీ లను నియమించాలి అని ఆయన అన్నారు. మంగళవారం నాడు తాండూరు డివిజన్ బిసి మహిళ అధ్యక్ష రాలిగా రాజీవ్ కాలానికి చెందిన అనితను నియమించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ బిసి ల హక్కుల సాధన కొరకు పోరాడుదాం అని అన్నారు. గత ఆరు ఏళ్లుగా అనిత బిసి సంఘం మహిళ ఉపాధ్యక్షు రలిగా ఉన్నారని అనేక కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనడంతో అందుకు గుర్తింపుగా బిసి సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాలమేరకు అనిత ను డివిజన్ కు నియమించినట్లు చెప్పారు. అనిత మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో జాతీయబిసి నాయకత్వం, జిల్లా బిసి నాయకులు డివిజన్ అధ్యక్ష రాలుగా నియమించినందున ధన్యవాదములు చెప్పారు. ఈ కార్యక్రమం లో బిసి మహిళ నాయకురాళ్లు మధులత శ్రీనివాస్ చారి, మంజులా, విరమణి, నర్సమ్మ, సోషల్ మీడియా ఇంచార్జి బస్వారాజ్, టైలర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో పందుల కుంట..!

- అధికారుల చర్యలేవంట..!
- వెంచర్ నిర్వాహకులపై చర్యలేవి : గౌంగళ్ళ ప్రభాకర్ రెడ్డి




**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4) :** మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలో పందుల కుంటలోని భూమి కబ్జాలకు అడ్డాగా మారింది. సర్వే నెంబరు 384, 385లో 2.08 ఎకరాల విస్తీర్ణంలో కుంట ఉంది. దీనికి సమీపంలోనే ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. గతేడాది కురిసిన వర్షాలకు పందులకుంట నిండి కుంట పక్కనే ఏర్పాటు చేస్తున్న వర్షపు నీళ్లు వెళ్లడం వల్ల పైపుల ద్వారా ఆ నీటిని బయటకు పంపి వెంచరు యజమాన్యం మరోసారి ఇలా జరగకూడదని భావించి పందుల కుంటలో భారీ పైపులను వేసి వెంచరు నిర్మాణాన్ని యదేచ్ఛగా చేపడుతున్నారు. ఇప్పటి వరకు పందులకుంట పూర్తిగా ఆక్రమణకు గురయినట్లు గ్రామస్తుడు గౌంగల్ల ప్రభాకర్ రెడ్డి తెలిపాడు. ఈ ఆక్రమణ విలువ రూ.10 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఆక్రమణ విషయాన్ని గ్రామస్తుడు గౌంగల్ల ప్రభాకర్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు సదరు కుంటపై పూర్తిస్థాయి నివేదిక అందజేయలేదన్నారు.

**వెంచర్ నిర్వాహకులపై చర్యలేవి : గౌంగళ్ళ ప్రభాకర్ రెడ్డి**

పందుల కుంటను కబ్జా చేసి అందులో అక్రమంగా భారీ పైపులను వేసిన వెంచర్ నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. సదరు పందులకుంట కబ్జా విషయంపై గతంలో ఉన్న అడిషనల్ కలెక్టర్ దృష్టికి రాగా కుంట స్థలాన్ని సమగ్రంగా సర్వే చేసి హద్దులు పాతాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అయితే సదరు కుంటలో ఎలాంటి ఆక్రమణలు జరగలేవని నీటిపారుదల శాఖ కింది స్థాయి అధికారులు కలెక్టరుకు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు, తప్పుడు సమాచారం ఇచ్చే సమయంలో కలెక్టర్ ముందు ఉన్నానని ఫిర్యాదుదారుడు గౌంగళ్ళ ప్రభాకర్ రెడ్డి తెలిపాడు.

**మేడ్చల్ మండలంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీనిని ఆసరాగా చేసుకొని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కనిపించిన స్థలాన్ని కబ్జా చేస్తున్నారు. మేడ్చల్ మండలంలో గతంలో గ్రామపంచాయతీగా, ప్రస్తుతం మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఉన్న పూడూరు గ్రామంలోని పందుల కుంట భూమిని పక్కనే వేస్తున్న వెంచర్‌లో కలిపేస్తున్నారు. పందుల కుంటలో ఉన్న స్థలం కబ్జా అయిందని తెలిసినా అధికారుల్లో చలనం లేకపోవడంతో పాటు అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలున్నాయి.**



పందులకుంటలో వేసిన పైప్ లైన్



# గండి చిత్తారమ్మ జాతరకు కాంగ్రెస్ నాయకులకు ఆహ్వానం



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గడ్డం రమేష్

షామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః శామీర్ పేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ మంగళవారం కాంగ్రెస్ నేతలను గండి చిత్తారమ్మ, పెద్దమ్మ జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. ఈనెల 9న పొన్నాల్ గ్రామంలో జరిగే జాతరలో పాల్గొనాలని కోరుతూ, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ స్వామి రమేష్, గ్రామ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శివమాల ధరించిన భక్తులు



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః దోమ మండల పరిధిలోని బుద్లా పూర్ అనుబంధ గ్రామపంచాయతీ చంద్ర నాయక్ తాండకి చెందిన శ్రీ శ్రీ శ్రీ గురు స్వామి కిషన్ స్వామి ఆధ్వర్యంలో భక్తులు శివమల ధరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని మన సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్ప వని స్వాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్నా భాస్కర్,హరియా నాయక్,చందు, విష్ణు, సంతోష్, తుక్య, మహేందర్, రాహుల్ మాల వేసి దేవుడిని వేడుకున్నారు.

# కులగణనకు ఆమోదం హర్షనీయం

- సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) : బీసీ కులగణన, ఎస్సీ ఏ బీ సీ డీ వర్గీకరణకు అసెంబ్లీలో మంత్రివర్గం ఆమోదంతో తీర్మానం ప్రవేశపెట్టడం హర్షనీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణలో సామాజిక వర్గాల లెక్క తేల్చి దేశ చరిత్రలో రికార్డులు సృష్టించారన్నారు. తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన దేశంలోనే ఓ చారిత్రాత్మకమైన నిర్ణయం అన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను ఎస్సీ, బీసీ, ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి అవసరమైన విధానాల రూపకల్పనలో ప్రభుత్వం ఉయోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, సయ్యద్ అంజద్, బి.పకీరప్ప, టి.సాయిలు, రాంరెడ్డి, దత్తు, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, కే.శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకుపోయిన చెత్తను కాల్చిన ఓ ప్రబుద్ధుడు

– కాస్త పెద్ద మంటగా మారి తగలబడిన ప్రాంతం – అప్రమత్తమై డయల్ 100కు సమాచారం అందించిన స్థానికులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04) : ఖాళీ ప్రదేశంలో పేరుకుపోయిన చెత్తను ఓ ప్రబుద్ధుడు తగలబెట్టాడు. అది కాస్త మంటగా మారి ఆ ప్రాంతమంతా తగలబడిపోయింది. దీంతో స్థానికులు అప్రమత్తమై డయల్ 100 వారు వెంటనే నార్సింగి పోలీసులకు సమాచారం అందించడంతో, నార్సిందది పోలీసులు లంగర్ హౌస్ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీ, కేకే నగర్ ఫేస్ 1, సాయి బాలాజీ నగర్, మధ్యలో సర్వే నెంబర్ 51 తొమ్మిది ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలం అంతా ఖాళీ ప్రదేశం కావడంతో ఇందులో చెత్త చెదారాలతో పాటు పిచ్చి మొక్కలు పెరిగాయి. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో నివసించే గుర్తు తెలియని వ్యక్తి ఈ ఖాళీ ప్రదేశంలో చెత్త పేరుకుపోయిందని మంగళవారం ఉదయం చెత్తను తగలబెట్టాడు. ఈ ప్రదేశంలో పిచ్చిమొక్కలు ఎండిపోయి ఉండటం కారణంగా ఈ చెత్త తగలబడే క్రమంలో పిచ్చి మొక్కలకు మంటలు తగలడంతో ఆ చుట్టుపక్కల ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. ఏం జరుగుతుందని స్థానికులు తెలుసుకునేలోపే ఆ ప్రాంతమంతా మంటలు వ్యాపించడంతో కేకే నగర్ ఫేస్ 1 అధ్యక్షుడు రాధాకృష్ణ వెంటనే డయల్ 100 కు సమాచారం అందించారు. పోలీసులు సకాలంలో స్పందించి సంఘటన స్థలానికి అగ్నిమాపక వాహనంతో రావడంతో మంటలను ఆర్పివేశారు. ఏ మాత్రం ఆలస్యమైన చుట్టూ ఉండే ఇళ్లల్లోకి మంటలు వ్యాప్తి చెంది తగలబడి పోయేవని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేకే నగర్ ఫేస్ 1 అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఖాళీ ప్రదేశాలలో చెత్త ఉంటే ఆ చెత్తను తొలగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో చెత్తను తగలబెట్ట వద్దని, దాని కారణంగా వాయు కాలుష్యంతో పాటు వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ నిబంధనావళి మేరకు పార్టీ శ్రేణులు మసులుకోవాలి

★మండల కాంగ్రెస్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి,మైనార్టీ సెల్‌లకు కొత్తవారిని నియమించలేదు

★టిపిసిసి, డిసిసి మార్గదర్శకాల మేరకు మండల కాంగ్రెస్‌లో పాత కార్యవర్గమే పనిచేస్తున్నది : మాడ్గుల మండల అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): జాతీయ కాంగ్రెస్ మార్గదర్శకాలు, కాంగ్రెస్ నిబంధనావళి మేరకే పార్టీ శ్రేణులంతా మసులుకొని కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సూచించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డికి గాని మాడ్గుల మండల పార్టీ అధ్యక్షుడినైన తనకు గాని కనీస సమాచారం లేకుండ కాంగ్రెస్ ఎస్సీసెల్‌కు మండల అధ్యక్షులుగా నియామకం ఎలా జరుగుతుందని, పార్టీ శ్రేణుల్లో గందరగోళం సృష్టించే వ్యక్తిగత ప్రకటనలు తగవని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడుతూ మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో అప్పటి మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొదలు కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీ సెల్ అధ్యక్షులను నియమించడం జరిగిందని తెలిపారు. మండల కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులుగా బ్రాహ్మణపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుగా బావాజీతాండకు చెందిన నేనావత్ హరిలాల్‌నాయక్, ఓబిసి సెల్ అధ్యక్షులుగా దొడ్లపహాడ్‌కు చెందిన గునిగంటి నిరంజన్‌గౌడ్, కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా సయ్యద్ మీర్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులుగా ఆర్కపల్లికి చెందిన దండు శేఖర్‌గౌడ్‌లతో పాటు మిగతా కార్యవర్గాన్ని నియమించడం జరిగినట్లు ఆయన వివరించారు. అయితే అప్పటి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లుగౌడ్ రాజీనామా చేయడంతో తనకు డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యత అప్పగించగా మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా వున్న ఆర్కపల్లికి చెందిన దండు శేఖర్‌గౌడ్ ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఆయన సమ్మతి మేరకు కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డికి మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ బాధ్యతలు అప్పగించడం జరిగింది మినహ మిగతా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనార్టీసెల్‌లకు కొత్తవారిని నియమించలేదని తెలిపారు. ఇటీవల మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులుగా కొత్త వారిని నియమించినట్లు జరుగుతున్న ప్రచారాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొందరు తనదృష్టికి తీసుకురాగా వెంటనే జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డితో మాట్లాడితే తనకు సమాచారం లేదని తెలిపారని కిషన్‌రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్న ప్రస్తుత తరుణంలో మాడ్గుల మండల కాంగ్రెస్ గురించి వ్యక్తిగత ప్రకటనల వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం కలుగడంతో పాటు ప్రజలు, పార్టీ శ్రేణుల్లో గందరగోళం ఏర్పడుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు

# గీతంలో త్యాగరాజ ఆరాధన వేడుకలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రముఖ పురాణ స్వరకర్త త్యాగరాజ ఆరాధనోత్సవాలను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో మంగళ వారం ఘనంగా నిర్వహించారు.గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని కళలు, ప్రదర్శనా కళల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంగీతం, నృత్యం ద్వారా త్యాగరాజ వైభవం %–%త్యాగరాజ కృతులు, అనుభూతి, శైలి, ఔన్నత్యాలను మరోసారి మననం చేసుకుని ,ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలో గాయకులు డాక్టర్ నిర్మల్ హరీష్, మృదురవళి దర్భల త్యాగరాజ కీర్తనలతో సహా ఆకర్షణీయమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. డాక్టర్ వై.లలిత సింధూరి, పీబీ వైష్ణవిలు కూచిపూడి, అంజు అరవింద్ భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో త్యాగరాజుకు నివాళులర్పించారు. కాగా, చంద్రకాంత్ మృదంగంపై, మహావాది వాసు విశ్వనాథ్ శాస్త్రి వయోలిన్ తో వారికి సహకారం అందించారు. తొలుత, ఈ కార్యక్రమం గాంధీ కూడలి నుంచి ఉత్సాహభరితమైన పల్లకీ సేవ (ఊరేగింపు)తో ప్రారంభమై, నామ సంకీర్తన యొక్క స్ఫూర్తిని చాటిచెప్పింది. భక్తులు సంగీతం ద్వారా తమ భక్తిని వ్యక్తపరిచే సంప్రదాయం, వారి కళకు గుర్తింపుగా వివిధ రూపాలలో సహకారం, మద్దతు పొందుతారు. ఈ ఆచారం త్యాగరాజ వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన ఆయన దివ్య నామ సంకీర్తనలు,ఉత్సవ సంప్రదాయాలతో గౌరవించబడ్డాయి..త్యాగరాజ వైభవం సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని అందంగా మిళితం చేసి, భారతదేశపు గొప్ప సంగీత సాధువులలో ఒకరికి గీతం ఆత్మీయ నివాళి అర్పించింది.

సైబర్ బెదిరింపులకు నో చెప్పండి' వీధి నాటక ప్రదర్శన సైబర్ బెదింపులను ఎదుర్కోవడానికి, సైబర్ నేరాల గురించి సమాజానికి అవగాహన కల్పించడానికి ఒక సృజనాత్మక ప్రయత్నం, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం చేసింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పక్క గృహాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4)ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తామని ఆమనగల్ మాజీ ఎంపిటిసి గుర్రం కేశవులు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని చంద్రాయన పల్లి తండాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపికి చెందిన బాలకోటి, గోపి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి తదితర పథకాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహాయ సహకారాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మానయ్య, రాగ్య నాయక్, కృష్ణా నాయక్, శ్రీను నాయక్, మల్లేష్, హరియా, రవి, గోపాల్, రమేష్, లక్ష్మణ్, శంకర్, బద్రు, గోపి తదితరుల పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు



ఆమనగల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4) ఆమనగల్లు పట్టణంలో ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకల సందర్భంగా మంగళవారం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామికి కాలనీవాసులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలే మల్లయ్య, గోరటి నర్సింహా, లండం చంద్రయ్య, లండం కృష్ణయ్య, గోరటి దేవేందర్, గుండమల్ల జగన్, ఎనమళ్ళ రమేష్, కోరే రవి, ఎనమళ్ళ పర్వతాలు, లండం మొగులయ్య, లండం సాలయ్య, లండం నర్సింహా, వడ్డెమోని రవి, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 04): నాయి బ్రాహ్మణ సంఘం అసోసియేషన్ క్యాలెండర్ ను బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి సోమవారం ఆవిష్కరించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ బుడగ జంగం కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మీర్పేట్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలండర్ ఆవిష్కరణ మరియు నూతన కమిటీకి సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు కామోజీ తిరుపతయ్య, కె రవీందర్, నాయకులు జెల్ల రమేశ్ గౌడ్, గిరి ముదిరాజ్, మహిళలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం షాపుల సముదాయంలో దుకాణ సముదాయం అద్దె కోసం టెండర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడ ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం షాపుల సముదాయంలో దుకాణ సముదాయం అద్దె కోసం వేలం పాటను ఈ నెల 12 న నిర్వహించనున్నట్లు సముదాయం సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. బైరాగిగూడలోని ప్రభుత్వ డ బుల్ బెడ్ రూం సముదాయంలో దుకాణ సముదాయం అద్దె కోసం ఈ టెండర్ ఉండనుందని తెలిపారు. వేలంపాట అధికారుల సమక్షంలో జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు సొసైటీ సభ్యులను ముందస్తుగా సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్‌నెంబర్ 9030237803 లలో సంప్రదించాలన్నారు.